455) లలిత

ప॥ అని యానతిచ్చె గృష్ణు డర్జునితో । విని యాతని భజించు వివేకమా ॥

చ॥ భూమిలోను చొచ్చి సర్వభూతప్రాణులనెల్ల । దీమసాననే మోచేటిదేవుడ నేను ।
గామించి సస్యములు గలిగించి చంద్రుడనై । తేమల బండించేటిదేవుడ నేను ॥

చ॥ దీపనాగ్నినై జీవదేహముల యన్నములు । తీపుల నరగించేటిదేవుడ నేను ।
యేపున నిందరిలోనిహృదయములోన నుందు । దీపింతు దలపుమరపై దేవుడ నేను ॥

చ॥ వేదములన్నిటిచేతా వేదాంతవేత్తలచేతా । ఆది నే నెరగదగినయాదేవుడను ।
శ్రీదేవితో గూడి శ్రీవేంకటాద్రిమీద । పాదైనదేవుడను భావించ నేను ॥